తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
04-05-2024
శనివారం
మల్కాజిగిరి
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 256 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
JB
జయభేరి



## మళ్లీ కేసీఆర్ యాత్ర రీ షెడ్యూల్

జయభేరి, హైదరాబాద్, మే 3:

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి.రు.

ఈ నెల 4వ తేదీన (శనివారం) సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. ఈ నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. ఇదీ జరిగింది... కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన,

...మిగతాది 2 లో

## కేజ్రీవాల్ కు సుప్రీంలో ఊరట



జయభేరి, న్యూఢిల్లీ, మే 3

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. లోక్‌సభ ఎన్నికల దృశ్యా అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ అంశాన్ని పరిశీలించ వచ్చని సుప్రీంకోర్టు శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు తెలిపింది. మే 7న విచారణ చేపట్టేటప్పుడు ఈ అంశంపై సిద్ధంగా రావాలని ఈడీ న్యాయవాదిని అత్యున్నత న్యాయ స్థానం కోరింది. "మేము మంజూరు చేయవచ్చు లేదా మేము మంజూరు చేయకపోవచ్చు. అయితే ఇరువైపులా ఆశ్చర్యపోనవసరం లేదు కాబట్టి మేము మీకు అండగా ఉంటాము" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన

...మిగతాది 2 లో

## కావ్యకు కష్టమేనా

4 లో

వరంగల్ రాజకీయాల్లో ముగ్గురి మధ్య మాటల యుద్ధం నడుస్తుంది. ఇద్దరు రాజకీయ పార్టీ నేతలు కాగా.. మరొకరు ఉద్యమ నాయకుడు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కలిసి.. సీనియర్ నాయకుడు కడియం శ్రీహరి ఆయన కూతురు కడియం కావ్యను టార్గెట్ చేశారు.





## నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి

జయభేరి, కరీంనగర్:

- కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ కి మద్దతుగా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కంపేటలో ఎన్నికల ప్రచారంలో మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ... ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్తును, తలరాతను మార్చే ఎన్నిక. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారు.వాళ్ల ఆటలు సాగకూడదనుకుంటే బీఆర్ఎస్'ను గెలిపించాలి. ఆరు గ్యారంటీ ల్లో ఒకటే అమలు చేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారు. అన్నవస్త్రం కోసమే ఉన్న వస్త్రం పోయినట్టు అయింది. చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుంది. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. కాంగ్రెస్ కు శిక్ష పడాలి. రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక

...మిగతాది 2 లో



## నేరుగా కోర్టుకు వస్తాను

జయభేరి, న్యూఢిల్లీ, మే 3

తనను నేరుగా కోర్టులో హాజరు పరచాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టును కోరారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు లో విచారణ ఖైదీగా తిహార్ జైల్లో కవిత ఉన్నారు. మే 7వ తేదీతో కవితకు రౌస్ అవెన్యూ కోర్టు విధించిన జ్యుడీషియల్ కస్టడీ ముగియనుంది. గతంలో కస్టడీ ముగిసినప్పుడు ఎమ్మెల్సీ కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు కోర్టుకు హాజరుపరిచారు.త్వరలో జ్యుడీషియల్ కస్టడీ ముగిసిన తరువాత తనను విచారణకు నేరుగా హాజరుపర్చాలని కోరుతూ కవిత పిటిషన్ వేశారు. రౌస్ అవెన్యూ కోర్టుకు హాజరైన సందర్భంగా కవిత తన కుటుంబ సభ్యులను కలిసే

...మిగతాది 2 లో



## మే సమ్మర్ గడిచేదెట్లా

జయభేరి, హైదరాబాద్,మే 3:

తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఎన్నడూ లేని విధంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. నల్లగొండ, ఖమ్మం వంటి ప్రాంతాల్లో నిన్న 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో ఎండల తీవ్రత కారణంగా ఎనిమిది మంది ఇప్పటి వరకూ మరణించారని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎండల తీవ్రతతో పాటు వేడిగాలులకు కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఏడు

...మిగతాది 2 లో

## ఇంటిపోరు ఆగినట్టేనా



జయభేరి, హైదరాబాద్, మే 3 :

తెలంగాణ బీజేపీ క్రమశిక్షణ పట్టాలెక్కినట్లు కనిపిస్తోంది. కాషాయ పార్టీ రాష్ట్ర నేతలంతా దాదాపుగా లోక్ సభ ఎన్నికల ప్రచార బరిలో ఉన్నారు. దీంతో ఎవరి నియోజక వర్గాల్లో వారు ప్రచార పనుల్లో మునిగిపోయారు. కిషన్రెడ్డి.. బీజేపీ రాష్ట్ర సారథిగా రోడ్ షోలు నిర్వహిస్తూ సికింద్రాబాద్పార్లమెంట్స్థానంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ జాతీయ అగ్రనేతలతో సహా అందరూ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. మిగతా నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇక బండి సంజయ్.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ బిజీగా ఉన్నారు. డీకే అరుణ పాలమూరులో, అరవింద్నిజామాబాద్‌లో, ఈటల రాజేందర్మల్కాజిగిరిలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల్లో బీజేపీ నేతలు పనిచేసుకుంటున్నారు. పార్టీలో ప్రతిష్ఠ

...మిగతాది 2 లో



## కంచుకోటకు దూరంగా గాంధీలు

జయభేరి, న్యూ ఢిల్లీ మే 3:

అమేథి లోక్ సభ నియోజకవర్గం నుంచి గాంధీ కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. గత 31 ఏళ్ల నుంచి గాంధీ కుటుంబ సభ్యులు బరిలోకి దిగారు. అమేథితో గాంధీ కుటుంబానికి 1980 నుంచి అనుబంధం ఉంది.గాంధీల కంచుకోట అమేథి లోక్ సభ నియోజకవర్గం. 2019కి ముందు

...మిగతాది 2 లో



## ప్రజ్వల్ రేవణ్ణకు బిగిస్తున్న ఉచ్చు

జయభేరి, బెంగళూరు, మే 3

కర్ణాటకలో మొదటి విడత పోలింగ్ శుక్రవారం జరిగింది. అంతకు రెండు రోజుల ముందర హసన్ నియోజకవర్గ ఎంపీ, బీజేపీ మద్దతుతో బరిలోకి దిగిన జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వీడియో వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల్లో ఇది సంచలనంగా మారింది. దానిపై రాజకీయ దుమారం ప్రారంభమయ్యే లోపు పోలింగ్ ముగిసింది. దేవేగౌడ పెద్ద కుమారుడి కొడుకు ప్రజ్వల్ రేవణ్ణ. హెచ్‌డీ రేవణ్ణ జేడీఎస్ కీలక నేత. ఆయన మంత్రిగా కూడా చేశారు. ఆయన కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ, గతంలో హసన్ నియోజకవర్గం నుంచి దేవెగౌడనే పోటీ చేసేవారు. అయితే ఆయనకు వయోభారం పెరగడంతో రాజకీయ వారసత్వాన్ని మనవడికి అప్పగించి ఆయన విశ్రాంతి తీసుకున్నారు. 2014లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన

...మిగతాది 2 లో

# అతి తక్కువ కాలంలో ప్రజల విశ్వాసం కోల్పోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ



**జయభేరి, ఎల్బి నగర్ :**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్. వనస్థలిపురం నుండి BN రెడ్డి వరకు సాగిన రోడ్ షోలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, లచ్చిరెడ్డి, నవజీవన్ రెడ్డి, పవన్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఆనాడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి దడవకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో నిత్యం నిలదీసి, కొట్లాడిన నాయకులు మన కార్పొరేటర్లు. రేవంత్ రెడ్డి... నా తెలంగాణ ఆడబిడ్డలకు 2500, 4000 పెన్షన్, లక్ష రూపాయల కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు, ఇస్తానని చెప్పావా లేదా.. నువ్వు ఇవ్వకపోతే ప్రజలకు నాయకత్వం వహించి భరతం పట్టడమే మా కార్పొరేటర్ల ఎజెండా. అతి తక్కువ కాలంలో ప్రజల విశ్వాసం కోల్పోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. కోల్పోయిన నాయకుడు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ ఒకనాడు నాకు ఎవడు అడ్డు, 25 సంవత్సరాలు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా అని కెసిఆర్ విర్రవీగారు. అసెంబ్లీలో హరీష్ రావు, కేటీఆర్ చివరికి కెసిఆర్ కూడా రెండు గంటలు మాట్లాడారు, మాట్లాడినంత సేపు దేశంలో తెలంగాణ నెంబర్ వన్.. నెంబర్ వన్ అన్నారు. నేను లేచి సూటిగా అడిగాను, అన్నిట్లో నెంబర్ వన్ అంటున్నారే... తెలంగాణలో తాగుడు కూడా నెంబర్ వన్ అన్న విషయం మర్చిపోయావా కేసీఆర్. రేపు కేంద్రంలో ప్రధాన మంత్రి అయ్యేది నరేంద్ర మోడీ. పేదలకు ఇల్లు కట్టించే జిమ్మేధర్ నేనే తీసుకుంటాను హామీ ఇస్తున్నాను. బిజెపి అధికారంలోకి వస్తే మోడీ దగ్గరికి నేరుగా వెళ్ళగలిగే పరిచయం ఉన్న వ్యక్తిని నేనే కాబట్టి మల్కాజ్గిరి కి ఐటి హబ్ రావాలన్న, డ్రైనేజీలు రావాలన్నా, రోడ్లు వేయాలన్న నేను మీ వెంట ఉంటానని హామీ ఇస్తున్న.




తెలంగాణ ఉద్యమకారుడిగా మొట్టమొదటి ఆర్థిక మంత్రి అయినప్పుడు ఇదే వనస్థలిపురంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కు పెన్షన్ ఆఫీస్ కావాలంటే నేనే తీసుకొచ్చాను. కరోనా వచ్చినప్పుడు మీరంతా గడగడా వణికిపోయారు... నేను దీనికి మందు లేదు, ధైర్యమే మందని పేషంట్ల చుట్టూ తిరిగి వేల మంది పేషెంట్లను కాపాడిన బిడ్డను నేను. ప్రగల్బాలు పలికిన కెసిఆర్ ఏమైపోయాడో.. రేపు నీకు అదే గతి పడుతుంది రేవంత్ రెడ్డి. ఎనిమిది సంవత్సరాలు అధికారాన్ని చలాయించిన కేసీఆర్ మునుగోడు ఎన్నికల సమయంలో జీవో నెంబర్ 118 ఇచ్చి మీరు కొనుక్కొని ఇల్లు కట్టుకున్న భూములు, గవర్నమెంట్లో పుక్కడికి ఇచ్చిన భూములు లాగా మార్చింది అంటే ఎంత దుర్మార్గమో ఆలోచించండి. ఈ జీవోను సవరించేంతవరకు ఈటల మీ బిడ్డగా ఉంటాడు, ఆ సమస్య పరిష్కరిస్తా అని చెప్పి మీకు హామీ ఇస్తూ, అవసరమైతే కొట్లాడుతా.. అధికారం వస్తే తప్పకుండా పరిష్కరిస్తా అని మాట ఇస్తున్నాను.



## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్లపల్లి డివిజన్ IG కాలని లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గిరి బాబు ప్రధాన కార్యదర్శి సార అనిల్ కుమార్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారానికి పదును పెట్టిన బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు

- మూడు చింతల పల్లి లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీమంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు
- కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒక గూటి పక్షులు - మల్లారెడ్డి



**జయభేరి, మే 3:**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీల అభ్యర్థులు తమ ప్రచారానికి పదును పెట్టారు. బరిలో నిలిచిన అభ్యర్థులకు మద్దతుగా పార్టీ సీనియర్ నేతలు రంగంలోకి దిగి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇక మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మాజీమంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మరియు పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలు ఉన్నప్పుడే కాంగ్రెస్, బీజేపీ నేతలకు ప్రజలు గుర్తొస్తారని అన్నారు. గతంలో బీఆర్ ఎస్ చేపట్టిన అభివృద్ధి పనులనే తాము చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. ఈ సారి ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, జాం రవి, మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,ఎంపీటీసీ నాగరాజు, గౌటే గోపాల్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న నామినేషన్ కు హాజరైన తుంగతుర్తి రవి

**జయభేరి, మేడిపల్లి :**

పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ ర్యాలీ కార్యక్రమానికి హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, మహిళా నాయకులు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న విజయం నిశ్చయం అని, వారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. పట్టభద్రులు అందరూ రేవంత్ అన్న పాలనలో జరిగే అభివృద్ధి పనులు, నియామకాలను చూసి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. మన అభ్యర్థిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో మన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయికుమార్, వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, కత్తుల రాజ్ కుమార్, మోహన్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, కొయ్యడ జయపాల్, నరహరి, మౌల, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భూలక్ష్మీ, అలివేలు, భారతి, రత్నమాల, లక్ష్మీ, లావణ్య, శారద, శ్రీవాణి కొమురమ్మ, వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య మరియు ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.



## రాయిలాపూర్ గ్రామ బిఆర్ఎస్ నూతన కమిటీ ఎన్నిక

- కేసీఆర్ సంక్షేమ పథకాలే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపిస్తాయి:- దాయనంద్ యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి పథకాలు పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తాయని మేడ్చల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దాయనంద్ యాదవ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మండల రాయిలపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రాయిలాపూర్ గ్రామ అధ్యక్షునిగా నూతన అధ్యక్షునిగా ఉత్తన్న గారి శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడంలేదని దాయనంద్ యాదవ్ విమర్శించారు.

మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎం శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ బి రాజిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ టి మహేందర్, ఎండి సలీం, సూర రవి, ఎం రామచంద్రారెడ్డి, జనార్ధన్ రెడ్డి, వంశీ శ్రీనివాస్, టీ మహేందర్, గోవర్ధన్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, అంతిరెడ్డి, రాంరెడ్డి, వి మనీ నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం

- బాంబ్ పేల్చిన బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**జయభేరి, హైదరాబాద్, మే 3**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు. రేవంత్ రెడ్డిది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు.

## కేసీఆర్ అంటే నమ్మకం, బీఆర్ఎస్ అంటే అభివృద్ధి, సంక్షేమం

- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గడప గడపకు బీఆర్ఎస్ కార్యక్రమం



**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా 14వ డివిజన్ అధ్యక్షులు జావీద్ ఖాన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్, వివేకానంద నగర్, వినాయక నగర్లో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అక్కల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.







## బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు

జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గుర్రం జగన్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని దేశంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, నేరుడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు లొకసాని కృష్ణయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, మాజి సర్పంచ్ చింతపల్లి సర్పంచ్ పోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వకుడావత్ రమేష్, కేతావత్ రమేష్, కిషన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణ తరగతుల కార్యక్రమానికి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



జయభేరి, దేవరకొండ :

పోలింగ్ నిర్వహణలో పిఓ,ఏపిఓ,ఒపీవో లు తప్పులు చేసినట్లయితే సస్పెండ్ తో పాటు, ఎన్నికల నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన హెచ్చరించారు. శుక్రవారం ఆమె దేవరకొండ లోని ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో పిఓ,ఏపిఓ లకు ఇస్తున్న పార్లమెంట్ ఎన్నికల 2 వ విడత శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఇదే కళాశాలలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులందరూ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల కు వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు.అనంతరం ఇదే కళాశాలలో నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల రెండవ విడత శిక్షణ తరగతులను పరిశీలించారు. మాక్ పోల్,టెండర్ ఓటుతో పాటు, ఈవీఎం,బి యు,సి యు లను ఎలా అనుసంధానం చేయాలో అడిగి తెలుసుకున్నారు . మాక్ పోలింగ్ సమయము, అదేవిధంగా పోలింగ్ స్టేషన్లో చేయవలసిన విధులు, ఇతర అంశాలను శిక్షణకు హాజరైన పిఓ,ఏ పి ఓ లను అడిగారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు గాను,,నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 6 ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.పిఓ,ఏపిఓ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితులలో పోలింగ్ పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా పోలింగ్ నిర్వహణలో తప్పులు చేసినట్లయితే సస్పెండ్ కావడమే కాకుండా, ఎన్నికల నిబంధనలు ప్రకారం కేసులు నమోదు అవుతాయని అన్నారు .పోలింగ్ నిర్వహణకై ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్ ను మార్గదర్శకాలను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా చదువుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలని , పోలింగ్ నుఅందరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దేవరకొండ పట్టణంలోని పాత సత్యసాయి కాలేజీ రోడ్ లో 91 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్ బి ఎన్ శామ్యూల్ హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోగా, వారి ఇంటి వెళ్లి ప్రత్యక్షంగా హోమ్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, స్థానిక తహసిల్దార్ తదితరులు ఉన్నారు.



# ఏ టీచర్ కు పట్టం కడతారో..?

జయభేరి, అదిలాబాద్, మే 3:



ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్.. పేరుకు తగ్గట్టుగానే ఆదివాసీ ఓటు బ్యాంక్ ఆధిక్యంతో ఎస్టీ నియోజకవర్గంగా సాగుతోంది. 16,50,175 ఓట్లలో 25 శాతం ఓటు బ్యాంక్తో నేతల తలరాతలు మార్చే సత్తాతో సాగితోంది గిరిజనం. ఇందులో తొమ్మిది తెగల ఆదివాసీల బలం 2.20 లక్షలైతే.. బంజారా సామాజిక వర్గ బలం 1.50 లక్షలుగా ఉండటంతో.. ఈ రెండు సామాజిక వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి గంపగుత్తగా ఓటు బ్యాంకును తమ ఖాతాలో వేసుకోవడం అంత ఈజీ కాదన్న టాక్ నడుస్తోంది. కారణం ఆదివాసీ – బంజారాల మధ్య గత కొంత కాలంగా కోల్డ్ వార్ కొనసాగుతుండటం.. తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలేవి బంజారా నేతలకు అవకాశం కల్పించకపోవడం. దీంతో నివురుగప్పిన నిప్పులా సాగుతున్న బంజారా సామాజిక వర్గం ఉప్పెనలా ముంచి ఏ పార్టీ కొంప కొల్లేరు చేస్తుందో అన్న ఆందోళన రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది. మరో వైపు తొమ్మిది తెగలతో కొనసాగుతున్న ఆదివాసీలను ఐక్యం చేసి గంపగుత్తగా ఓటు బ్యాంకును సొంతం చేసుకోవడం కూడా అంత ఈజీ కాకపోవడంతో.. ఆదివాసీల ఖిల్లాను హస్తగతం చేసుకునేందుకు ఎర్రని ఎండలను సైతం లెక్క చేయకుండా చెమటోడ్చక తప్పని పరిస్థితి అన్ని పార్టీలది.

అయితే ఈ ఎన్నికల్లో మూడు పార్టీలు కూడా ఆదివాసీ నేతకు..అందులో గోండు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికే పట్టం కట్టడంతో.. ఏ నేతకు జై కొట్టాలో తెలియక ఆదివాసీ సమాజం అయోమయంలో పడిపోయింది. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసిన సోయం బాపురావును భుజాలపై మోసీ గెలిపించుకున్న ఆదివాసీ సామాజిక వర్గం మారిన రాజకీయ పరిణామాలకు తోడు.. ప్రదాన పార్టీల అభ్యర్థులందరు ఆదివాసీ నేతలే కావడంతో గంపగుత్తగా ఒక వైపే నిలిచే అవకాశాలు కష్టమే అన్న టాక్ వినిపిస్తోంది.అయితే ఆదివాసీల కోసం పోరాటాలు చేసిన నేతల్లో ముందు వరుసలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు వైపే ఆదివాసీ సమాజం నిలుస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇదే సమయంలో బంజారా సమాజం మరో వైపు నిలుస్తుండటంతో గెలుపు అంత ఈజీ కాదన్న టాక్ నడుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిదిలోని ఏడునియోజక వర్గాల్లో బీఆర్ఎస్ కేవలం ఆసిఫాబాద్, బోథ్ నియోజకవర్గాలను మాత్రం సొంతం చేసుకోవడం.. ఆ రెండు నియోజక వర్గాలు కూడా ఎస్టీ రిజర్వ్డ్ నియోజకవర్గాలే కావడంతో పార్లమెంట్ ఎన్నికల్లోను ఎస్టీ సామాజిక వర్గం తమ వైపే నిలుస్తుందన్న భారీ ఆశలతో ఉంది బీఆర్ఎస్. అయితే కాంగ్రెస్ మాత్రం ఒకే ఒక్క ఖానాపూర్ సీటును గెలుచుకున్నప్పటికి.. గెలిచిన ఆ ఒక్క నేత ఆదివాసీ ఉద్యమకారుడే కావడంతో గిరిజన ఓటర్ల బలం బలగం తమకే ఉందంటూ చెప్పుకొస్తోంది కాంగ్రెస్.మరో వైపు ఆదిలాబాద్ పార్లమెంట్ హస్తం గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్న మంత్రి సీతక్క.. తమ సామాజిక వర్గ ఓట్లను గంప గుత్తగా కైవసం చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుండటం.. అభ్యర్థి ఆత్రం సుగుణ సైతం ఆదివాసీ ఉద్యమకారురాలు కావడంతో తమకే ఎక్కువ అవకాశాలు అన్న ఆశభావం వ్యక్తం చేస్తోంది కాంగ్రెస్. అయితే బీజేపీ నేత గోడెం నగేష్ బలమైన ఆదివాసీ నాయకుడే అయినా ఆదివాసీ ఉద్యమంలో అంటీముంటన్నట్టుగానే సాగాడన్న అపవాదుతో ఆ సామాజిక వర్గం దూరంగానే ఉంటూ వస్తోంది. అయితే అనూహ్యంగా మోడీమానియాతో బంజారా సామాజిక వర్గం బీజేపీ వైపు నిలుస్తుందన్న టాక్ నేపథ్యంలో ముచ్చటగా మూడు పార్టీలు ఆదివాసీ ఓట్లను చీల్చుకుని బంజారా ఓట్లు బీజేపీ చేజిక్కుంచుకుంటే కాషాయానికి ఆదివాసీల ఖిల్లాలో తిరుగుండదనే చర్చ సాగుతోంది. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని 16,50,175 లక్షల ఓట్లలో మైనారిటీ బలం సైతం 1.50 లక్షల ఓటర్లు ఉండటం.. ఈ ఓట్లలలో ఒక్క శాతం ఓటు బ్యాంకు కూడా బీజేపీకి దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4,48,961 ఓట్లను సాధించుకున్న బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఈ టార్గెట్ను క్రాస్ చేస్తుందా లేక మారిన పరిణామాలతో ఓట్లను నష్టం పోతుందో చూడాలి. మరో వైపు అసెంబ్లీ ఎన్నికల్లో 4,65,476 ఓట్లను సాధించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్తో క్యాడర్ను కోల్పోయి ఢీలా పడగా.. శాసన సభ ఎన్నికల్లో కేవలం ఒక్క ఖానాపూర్ను మాత్రమే కైవసం చేసుకుని ఏడు నియోజక వర్గాల్లో 2,25,286 ఓటు బ్యాంక్ ను మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్.. గోడ దూకొచ్చిన కీలక నేతల బలంతో ఆదివాసీల అండదండలతో గెలిచి నిలుస్తుందో చూడాలి.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆధార్ పార్టీ అధ్యక్షులు నామినేషన్ దాఖలు

జయభేరి, హైదరాబాద్ :





ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్.ఎల్. సి అభ్యర్థిగా ఆదార్ పార్టీ (చపాతీ రోలర్) అధ్యక్షులు డా. ఈడా శేషగిరి రావు గౌడ్ నిన్న నామినేషన్ దాఖలు చేశారు. తను ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో జన్మించిన వీరు రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంతో పాటు వారి తండ్రి స్వాతంత్ర్య సమరయోధులుగా, తల్లి సర్పంచ్, జెట్పిటిసి సభ్యురాలిగా పనిచేసారు. ఉన్నత విద్యావంతుడుగా ఎమ్ ఎస్సి జెనెటిక్స్, ఎల్.ఎల్.ఎమ్ పూర్తి చేసి పార్టీ ఫిరాయింపుల చట్టం మీద పిహెచ్ డి పట్టా పొందారు. స్వాతంత్ర్య భావాలు కలిగిన శేషగిరి రావు ప్రతినిత్యం సమాజానికి ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంతో మంది పేదలకు సేవ చేయడంతో పాటు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రకటించేవారు. 1999 లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసారు. 2022 లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో సైతం పోటీ చేసారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయవాదుల సంఘం సెక్రెటరీగా గవర్నమెంటు తరపున హైకోర్టు న్యాయవాదిగా పని చేసారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, గోప సంఘంలో రెండు పర్యాయాలు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసారు. రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ సంఘం గౌరవ చైర్మన్ గౌడల ఐక్యతే ధ్యేయంగా జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ఉన్న గౌడ ప్రముఖులందరినీ ఏకం చేసి గౌడ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు న్యాయవాదిగా పని చేస్తూ బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీ ప్రజల ఐక్యం కోసం జాతీయ స్థాయిలో ఆదార్ పార్టీని స్థాపించి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 43 స్థానాలలో ఆదార్ పార్టీ తరపున అభ్యర్థులను నిలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆదార్ పార్టీ తరపున 17 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను బరిలో నిలిపారు. ఈ నామినేషన్ నేపథ్యంలో, పట్టభద్రుల ఎన్నికలలో విద్యావేత్తలను, మేధావులను శాసనమండలికి పంపాలని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. రఘునాథ్ గౌడ్ ఓటర్లను కోరారు. వ్యక్తిగతంగా సౌమ్యుడిగా, నీతి నిజాయితీపరునిగా మంచి పేరు ఉన్న డా.ఈడా శేషగిరి రావు గౌడ్ అభ్యర్థిత్వాన్ని పలువురు బలపరుస్తున్నారు. నామినేషన్ కార్యక్రమంలో ఖమ్మం ఎంపి అభ్యర్థి కుక్కల నాగయ్య గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు శామ్లా నాయక్, హైద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జమీల్, గద్దల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుచ్చుకుంటున్న గులాబీ ముళ్లు

జయభేరి, వరంగల్, మే 3:



భారత రాష్ట్ర సమితి.. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి బల్లై అధికారం కోల్పోయిన పార్టీ.. కానీ ఓటమి తర్వాత నేర్చుకున్న పాఠాలు ఏమైనా ఉన్నాయా అంటే ఏమీ లేవు. కనీసం విపక్ష హోదానైనా సరిగ్గా వెలగబెడుతుందా అంటే అదీ లేదు.. లేని పంచాయితీలను తెరపైకి తీసుకొస్తూ ఎక్కడికక్కడ పరవు తీసుకుంటోంది. ఈ మాట అనేందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఇది వచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని.. రైమింగ్ బాగుంది కదా అని బీఆర్ఎస్ నేతలు తెగ వాడేశారు. ప్రజల్లోకి ఈజీగా వెళుతుంది అనుకున్నారు. మాజీ మంత్రి హరీష్రావు అయితే రోడ్డెక్కారు. కానీ రైతుల నుంచి అనుకున్నంత రియాక్షన్ రాలేదు. ప్రాజెక్టుల్లో నీళ్లు లేవన్నారు.దీనికి కాంగ్రెస్ నేతలు దిమ్మతిరిగే జవాబులు ఇచ్చారు. అటు రైతులు కూడా పెద్దగా పట్టించుకోలేదు. దీంతో హరీష్రావు వెనక్కి తగ్గారు. హరీష్రావు తర్వాత ఇదే నినాదంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఏకంగా పొలంబాట అనే ప్రొగ్రామ్ను డిజైన్ చేశారు. మంది, మార్బలంతో జిల్లాల పర్యటనకు వెళ్లారు. తెలంగాణలో నీటి ఎద్దడి వీపరీతంగా ఉందని పాత పాటే పాడారు. అయితే ఎండిన పొలాల పక్కనే పచ్చని పొలాలు కనిపించడంతో ఆయన ప్రయాస మొత్తం వృథా అయ్యింది. ఇది బీఆర్ఎస్ వేసుకున్న సెల్ఫ్ గోల్. ఇక కేసీఆర్ ఈ మధ్యనే ఎక్స్లో అకౌంట్ ఓపెన్ చేశారు. రోజుకో ట్వీట్ పెడుతున్నారు. అయితే ఆయన పెట్టిన మూడో ట్వీటే ఆయనకు షాక్ ఇచ్చిందనే చెప్పాలి. ఈ ట్వీట్లో ఆయన ఏమన్నారంటే.. తాను మహబూబ్నగర్లో శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో ఉన్నప్పుడు కరెంట్ పోయిందని.. టోటల్ స్టేట్వైడ్ ఇదే సిట్యూవేషన్ ఉందంటూ ట్వీట్ చేశారు. దీనిపై తెలంగాణ విద్యుత్ శాఖ వెంటనే క్లారిటీ ఇచ్చింది. అసలు పవర్ కట్స్ లేనే లేవని ఆధారాలతో సహా ప్రూవ్ చేసింది.. దీంతో ఆయన ఏం సమాధానం చెప్పుకోవాలో తెలియని సిట్యూవేషన్లో పడిపోయారు. తండ్రి, పార్టీ అధినేత ఏ రూట్ లో అయితే నడుస్తున్నారో.. ఆయన తనయుడు, మాజీ మంత్రి కేటీఆర్ కూడా అదే రూట్ లో నడుస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో సదుపాయాలు లేవంటూ అటు కేసీఆర్, ఇటు కేటీఆర్ ట్వీట్స్ చేశారు. ప్రభుత్వ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు డాక్యుమెంట్స్ వైరల్ చేస్తున్నారంటూ అటాక్ చేశారు. ఫేక్ సర్క్యూలర్స్ పోస్ట్ చేసే స్థాయి రేవంత్ దిగజారిపోయారంటూ తీవ్ర పదజాలాన్ని వాడారు. కాంగ్రెస్ వచ్చాకే హాస్టల్స్కు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందంటూ ఓ ప్రొపగాండను క్రియేట్ చేశారు. కానీ చివరికి ఏమైంది.. కాంగ్రెస్ ఇచ్చిన కౌంటర్స్తో ఇప్పుడు ఏం చేయాలో తెలియని పరిస్థితి.. కేసీఆర్ను గోబెల్స్తో పోలుస్తూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు.అంతేకాదు ఒరిజినల్ డాక్యుమెంట్స్ను రిలీజ్ చేశారు. దీంతో ఏమైంది..? తప్పుడు డాక్యుమెంట్స్ క్రియేట్ చేసిన బీఆర్ఎస్ నేత క్రిశాంక్తో పాటు పలువురు నేతలపై ఇప్పుడు కేసులు నమోదయ్యాయి. ఇది మరో సెల్ఫ్ గోల్. ఇక వీటన్నింటికంటే హైలేట్ హరీష్రావు రాజీనామా ఎపిసోడ్.. రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానంటూ హరీష్రావు చేసిన సవాల్ను స్వీకరించారు సీఎం రేవంత్ రెడ్డి.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి చూపిస్తానంటూ ప్రజల ముందే ప్రకటించారు.. దీంతో హరీష్రావు డైలమాలో పడిపోయారు. ఎందుకంటే బీఆర్ఎస్ నేతలు ఈ ప్రకటనను అస్సలు ఊహించలేదనే చెప్పాలి. సింపుల్గా చెప్పాలంటే వారి పరిస్థితి ముందుకు వెళ్తే.. వెనక్కి వెళితే గొయ్యి అన్నట్టుగా తయారైంది.అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లిన హరీష్రావు రాజీనామా అంటూ ఓ లేఖను మీడియాకు చూపించారు.. రుణమాఫీతో పాటు అన్ని గ్యారెంటీలను అమలు చేయాలంటూ ఓ మెలిక పెట్టారు.. స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా చేయకుండా మాములు లేఖ రాశారు. తన రాజీడ్రామాతో పొలిటికల్ మైలేజ్ వస్తుందనుకున్న హరీష్రావు సంగతి అందరికీ తెలిసిపోవడంతో ఆయనకు ఆయనే సెల్ఫ్గోల్ వేసుకున్నట్టైంది. ప్రస్తుతం లోక్సభ ఎన్నికలు ఉన్నాయి.ఈ ఎన్నికల్లో గెలవకపోతే పార్టీ మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. అందుకే ఎలాగైనా గెలవాలన్న కసి కనిపిస్తుంది బీఆర్ఎస్ నేతల్లో కానీ ప్రస్తుతం రాష్ట్రంలో చెప్పుకోగదగ్గ సమస్యలు లేవు.. ఉన్నా.. వాటిని ఎందుకు తీర్చలేదని కాంగ్రెస్ను ప్రజలు ప్రశ్నించలేని పరిస్థితి. ఎందుకంటే అధికారం చేపట్టి నాలుగు నెలలు కూడా కాలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. లేని సమస్యలను సృష్టించి ప్రజలను మిస్ లీడ్ చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ను బద్నాం చేయాలని చూస్తున్నారు. కానీ ప్రతి విషయంలో సెల్ఫ్ గోల్ వేసుకుంటూ వారికి వారే బద్నామ్ అవుతున్నారు. మరి ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తిస్తారా? తీరు మార్చుకుంటారా? అనేది చూడాలి



# కోల్‌కతా మెరిసె

- వాంఖడేలో ముంబైని చిత్తుచేసిన నైట్‌రైడర్స్
- రాణించిన కేకేఆర్ బౌలర్లు
- ప్లేఆఫ్స్ నుంచి హార్దిక్‌సేన ఔట్!

ఐపీఎల్ 17 ప్లేఆఫ్స్ రేసులో ఎక్కడో మిణుకుమిణుకుమంటున్న ఆశలను కూడా ముంబై ఇండియన్స్ చేజేతులా జారవిడుచుకుంది. సొంత మైదానంలో బౌలర్లు రాణించి కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)ను 169 పరుగులకే కట్టడిచేసినా స్వల్ప లక్ష్యాన్ని ఛేధించలేక 145 వద్దే చేతులెత్తేసింది. ముంబైకి ఈ సీజన్‌లో ఆడిన 11 మ్యాచ్‌లలో 8వ ఓటమి. బ్యాటింగ్‌లో విఫలమైనా బౌలింగ్‌లో రాణించిన కోల్‌కతా..ఏడు విజయాలతో ప్లేఆఫ్స్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది.


ఐపీఎల్ 17లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ సొంత గ్రౌండ్ వాంఖడేలో మరోసారి నిరాశపరించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 170 పరుగుల స్వల్ప ఛేదనలో 18.5 ఓవర్లు ఆడి 145 పరుగులకే కుప్పకూలి ఈ సీజన్‌లో 8వ ఓటమితో ప్లేఆఫ్స్ రేసు నుంచి అనధికారికంగా నిష్క్రమించింది. సూర్యకుమార్ యాదవ్ (35 బంతుల్లో 56, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. స్వల లక్ష్యాన్ని కాపాడుకోవడంలో కేకేఆర్ బౌలర్లు మిచెల్ స్టార్క్ (4/33), వరుణ్ (2/22), నరైన్ (2/22), రస్సెల్ (2/30) ముంబైని కట్టడిచేశారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 19.5 ఓవర్లలో 169 పరుగులకే ఆలౌట్ అయింది. వెంకటేశ్ అయ్యర్ (52 బంతుల్లో 70, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), మనీష్ పాండే (31 బంతుల్లో 42, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆ జట్టును ఆదుకున్నారు.

నువాన్ తుషారా (3/42) ఆరంభంలోనే కోల్‌కతాను దెబ్బతీయగా జస్‌ప్రిత్ బుమ్రా (3/18) కట్టడిచేశాడు.వెంకటేశ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతాను ముంబై పేసర్ తుషారా ఆరంభ ఓవర్లలోనే దెబ్బతీశాడు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5)ను కోల్‌కతా ఇన్నింగ్స్ నాలుగో బంతికే ఔట్ చేసి ఆ జట్టుకు తొలి షాకిచ్చాడు. అతడే వేసిన మూడో ఓవర్లో.. రెండో బంతికి అంగ్‌క్రిష్ (13) సూర్యకుమార్ యాదవ్‌కు క్యాచ్ ఇవ్వగా చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ (6) మిడాన్‌లో టిమ్ డేవిడ్ చేతికి చిక్కాడు. హార్దిక్ పాండ్యా 5వ ఓవర్లో సునీల్ నరైన్ (8)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. రింకూ సింగ్ (9) చావ్లా 7వ ఓవర్లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో కేకేఆర్ కష్టాలు రెట్టింపయ్యాయి.

60 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన స్థితిలో నుంచి కోల్‌కతా.. ముంబై ఎదుట 170 పరుగుల లక్ష్యాన్ని ఉంచిందంటే అది వెంకటేశ్ - మనీష్ పోరాటమే. ఈ ఇద్దరూ క్రీజులో కుదురుకునేదాకా నెమ్మదిగా ఆడినా ఆ తర్వాత జోరు పెంచారు. కొయెట్జి 12వ ఓవర్లో వెంకటేశ్.. 4, 6 బాదగా బుమ్రా 14వ ఓవర్లో పాండే సైతం ఫోర్, సిక్సర్‌తో జోరు పెంచాడు.

ఛేదనలో ముంబై ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. వచ్చినోళ్లు వచ్చినట్టే పెవిలియన్‌కు క్యూ కట్టడంతో ఆ జట్టు మరో పరాభవం తప్పలేదు. ముంబై ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే స్టార్క్.. ఇషాన్ (13)ను బౌల్డ్ చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన నమన్ ధీర్ (11)ను చక్రవర్తి 5వ ఓవర్లో తన స్పిన్ మాయాజాలంతో బోల్తా కొట్టించాడు. రోహిత్ (11) కూడా నరైన్ ఆరో ఓవర్లో మనీష్ పాండేకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తిలక్ వర్మ (4), వధేరా (6), ముంబై సారథి హార్దిక్ పాండ్యా (1) విఫలమయ్యారు. వరుసగా వికెట్లను కోల్పోతూ ఓటమి వైపుగా సాగుతున్న ముంబైని సూర్య ఆదుకునే యత్నం చేశాడు. వైభవ్ 14వ ఓవర్లో సూర్య 4, 6, 4, 4 తో ముంబై ఇన్నింగ్స్‌కు ఊపు తేవడమే గాక 30 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. కానీ రస్సెల్ 16వ ఓవర్లో ఫుల్‌టాస్‌ను ఆడబోయి సాల్ట్‌కు క్యాచ్ ఇవ్వడంతో ముంబై ఓటమి ఖరారైంది.

**సంక్షిప్త స్కోర్లు:**
కోల్‌కతా: 19.5 ఓవర్లలో 169 (వెంకటేశ్ 70, మనీష్ 42, బుమ్రా 3/18, తుషారా 3/42)
ముంబై: 18.5 ఓవర్లలో 145 (సూర్య 56, డేవిడ్ 24, స్టార్క్ 4/33, వరుణ్ 2/22)



# ప్రతిరోజూ ముఖానికి ఫౌండేషన్ అప్లై చేస్తున్నారా ?

అందం మీద మోజుతో కాస్మెటిక్స్ ఉత్పత్తులు అధికంగా వాడే వారి సంఖ్య ఎక్కువే. ముఖ్యంగా ఫౌండేషన్‌ను ప్రతి రోజూ ముఖానికి పట్టిస్తారు. ఇది భవిష్యత్తులో చర్మ సమస్యలకు కారణం అవుతుంది.

ప్రతిరోజూ ఫౌండేషన్ ముఖానికి అప్లై చేయడం వల్ల మీరు అందంగా కనిపించవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఇది కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుంది. రొటీన్ మేకప్‌లలో ఫౌండేషన్ రాయడం అనేది సాధారణమైపోయింది. చర్మం ప్రకాశవంతంగా కనిపించేందుకు, కాంతివంతంగా కనిపించేందుకు, కాస్త తెలుపు రంగులో కనిపించేందుకు ఈ ఫౌండేషన్‌ను అప్లై చేస్తూ ఉంటారు. ఇలా ప్రతిరోజూ ఫౌండేషన్ అప్లై చేస్తే చర్మ రంధ్రాలు పూడుకు పోతాయి. దీనివల్ల చర్మ సమస్యలు వస్తాయి.

చాలామంది ఫౌండేషన్ అప్లై చేసుకున్నాక దాన్ని సరిగ్గా తొలగించుకోరు. అలానే నిద్రపోతారు. దీనివల్ల మురికి, నూనె, మృతకణాలు చర్మం లోపలే ఉండిపోతాయి. ఇవి బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్, మొటిమలు వంటివి ఏర్పడడానికి దారితీస్తాయి. కాబట్టి ఫౌండేషన్ ముఖానికి అప్లై చేయడానికి ముందు చర్మాన్ని పరిశుభ్రంగా కడుక్కోవాలి. అలాగే ఇంటికి చేరుకున్నాక ఫౌండేషన్‌ను పూర్తిగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది.

ఫౌండేషన్‌ను సరిగా తొలగించుకోకుండా రోజంతా ఉంచుకోవడం వల్ల చర్మంపై అలెర్జీలు వస్తాయి. అలాగే దురదలు, చికాకు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఎర్రగా ఉండే దద్దుర్లు, వాపు వంటివి కూడా వస్తాయి. కొంతమందికి సున్నితమైన చర్మం ఉంటుంది. ఆ చర్మం ప్రతి రోజూ ఫౌండేషన్ రాయడం వల్ల తట్టుకోలేకపోవచ్చు. అలాంటివారికి ఇతర చర్మ సమస్యలు ఏవైనా రావచ్చు.

చాలా ఫౌండేషన్లలో ఆల్కహాల్ లేదా మ్యాట్ ఫినిష్ పౌడర్లను వినియోగిస్తారు. ఇవి చర్మం నుండి అదనపు నూనెను గ్రహిస్తాయి. ఫలితంగా చర్మం పొడిబారిపోతుంది. ప్రకాశవంతంగా ఉండదు. ఫౌండేషన్ చర్మంపై ఉన్నంతకాలం మెరుగైన రంగు కనిపిస్తున్నప్పటికీ... అడుగు బాగాన ఉన్న చర్మం మాత్రం పొడిగా మారుతుంది. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే గ్లిజరిన్, హైలురోనిక్ యాసిడ్ వంటి పదార్థాలతో తయారుచేసిన హైడ్రేటింగ్ ఫౌండేషన్లను వాడడం మంచిది. ఇది చర్మంలోని సహజంగా ఉండే తేమ సమతుల్యతను కాపాడడానికి సహకరిస్తుంది.

ఫౌండేషన్ ప్రతిరోజు రాసేవారు త్వరగా ఏజెంట్ లక్షణాలను పొందుతారు. అంటే వారి చర్మంపై ముడతలు, గీతలు వంటివి త్వరగా వస్తాయి. కొన్ని ఫౌండేషన్లలో రసాయనాలు, సింథటిక్ సువాసనలు కలిగిన పదార్థాలు ఉంటాయి. ఇవి ఆక్సికరణ ఒత్తిడికి కారణం అవుతాయి. దీనివల్ల చర్మ కణాలకు హాని కలుగుతుంది. కాబట్టి చర్మంపై ముడతలు, గీతలు, మచ్చలు, మొటిమలు వంటివి త్వరగా వస్తాయి. ఇవన్నీ కూడా వృద్ధాప్య ఛాయాలను చూపిస్తాయి.

కాబట్టి చర్మం మెరుపు కోసం ఫౌండేషన్ రాసుకున్నట్లయితే... ఇంటికి వచ్చాక దాన్ని పూర్తిగా తొలగించి చర్మాన్ని మంచి నీటితో శుభ్రం చేసుకోవడం చాలా అవసరం. చర్మ రంధ్రాలలో పూడికలు లేకుండా క్లీన్ చేసుకోవాలి. తర్వాత ముఖానికి మాయిశ్చరైజర్ ను రాయాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ తేమవంతంగా మారుతుంది. రోజంతా ముఖంపై ఫౌండేషన్ లేకుండా చూసుకోవడమే ఉత్తమం. నాలుగైదు గంటలు ఫౌండేషన్ ఉన్న ఫరవాలేదు. ఆ తర్వాత ముఖానికి ఎలాంటి కాస్మెటిక్స్ రాయకుండా సహజంగా ఉండేలా జాగ్రత్త పడాలి. లేకుంటే చర్మ సమస్యలు ఏవైనా త్వరగా దాడి చేయవచ్చు.






అందమైన శరీరాకృతి కోరుకోని అమ్మాయి ఉండదంటే అతిశయోక్తి కాదు. బాడీ మంచి షేప్‌లో ఉండే ఏ డ్రెస్ వేసినా వావ్... అనిపించేలా కనిపిస్తాం. కానీ, ఈ కాలంలో కూర్చొని చేసే ఉద్యోగాలే ఎక్కువ. ఫలితంగా శారీరక శ్రమ తక్కువైంది. దీంతో చాలా మంది బొద్దుగానే కనిపిస్తున్నారు. ఇదే సమయంలో షేప్‌వేర్స్ వాడకం కూడా అధికమైంది. నిజంగానే ఇవి స్లిమ్ లుక్‌ను ఇస్తాయన్నది కాదనలేని విషయం! అయితే వీటిని అతిగా వాడటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు దరి చేరతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. సహజంగా షేప్‌వేర్ అనేది పొత్తి కడుపు చుట్టూ బిగుతుగా పట్టి ఉండే ఒక వస్త్రం. ఇలా టైట్‌గా ఉండటం వల్ల ఆ ప్రాంతంలో గాలి ప్రసరించదు.

ఇది కాస్తా ఈస్ట్ ఇన్‌ఫెక్షన్ పెరిగేందుకు దారి తీస్తుందట. ఈ ఫంగల్ ఇన్‌ఫెక్షన్ మూలంగా చర్మం మీద వాపు, దురద వస్తాయి. కొన్నిసార్లు రక్తప్రసరణపైనా ప్రభావం పడుతుంది. వీటిని ధరించినప్పుడు ఏర్పడే అసౌకర్యం కారణంగా చాలా మంది మహిళలు టాయిలెట్‌లను కూడా ఉపయోగించరు. ఫలితంగా మూత్ర సంబంధిత రుగ్మతల బారిన పడే ప్రమాదం కూడా ఉందట. అంతేకాకుండా బిగుతుగా ఉండే వస్త్రాలు ధరించడం వల్ల గ్యాస్, ఉబ్బరం, తిమ్మిరి, విరేచనాలు వంటి జీర్ణ సంబంధింత సమస్యలూ తలెత్తే అవకాశం ఉంది. తరచూ వాడకం వల్ల నరాలపై ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి ఫంక్షన్ల సందర్భంలోనో, మరేదైనా ప్రత్యేక సమయంలోనో తప్ప షేప్‌వేర్‌లను ధరించకుండా ఉండటమే మంచిది.






# నా బాడీ సూపర్‌డీలక్స్ అంటున్న ఆషురెడ్డి

రోటిన్ పాత్రలకు భిన్నంగా కొత్త పాత్రల్లో నటించినప్పుడే కెరీర్‌లో కిక్ వుంటుంది. సరిగ్గా అలాంటి ఓ డిఫరెంట్ అండ్ బోల్డ్, హాట్ పాత్రలో త్వరలో యేవమ్ చిత్రంలో కనిపించబోతున్నారు ఆషు రెడ్డి. హారిక అనే ముఖ్యపాత్రలో ఆమె నటిస్తున్న చిత్రం యేవమ్.. ఈ చిత్రంలోని నా బాడీ సూపర్‌డీలక్స్ అంటూ ఆషురెడ్డి కిక్ ఇచ్చే పాత్రలో ఎందుకు కనిపించబోతున్నారు తెలియాలంటే యేవమ్ విడుదల వరకు ఆగాల్సిందే. చాందిని చైదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రకాష్ దంతులూరి దర్శకుడు. నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. శుక్రవారం ఆషు రెడ్డి పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు మేకర్స్ మహిళా సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇటీవల విడుదల చేసిన చాందిని చౌదరి పోస్టర్‌లో వున్న 'ఆడపిల్లని అయితే ఏంటంటా? అనే రైటప్ అందర్ని ఆలోచింపజేసింది. ఇప్పుడు ఆషు రెడ్డి నా బాడీ సూపర్ డీలక్స్ అని ఎందుకు అంటుంది. ఇలా ప్రతి పాత్రకు ఒక మార్క్ వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌క్ష్మ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.




# గం..గం..గణేశా

## 'పిచ్చిగా నచ్చాశావే'

"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఈ నెల 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రేపు మద్యాహ్నం 12.06 నిమిషాలకు "గం..గం..గణేశా" సెకండ్ సింగిల్ 'పిచ్చిగా నచ్చాశావే' ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీవాస్తవ మద్య రొమాంటిక్ లవ్ సాంగ్ గా ఈ పాట రూపొందించారు. ఈ సమ్మర్ లో టాలీవుడ్ నుంచి వస్తున్న ఇంట్రెస్టింగ్ మూవీగా "గం..గం..గణేశా" పై అంచనాలు ఏర్పడుతున్నాయి. ఆనంద్ దేవరకొండ,ప్రగతి శ్రీవాస్తవ, కరిష్మా, వెన్నెల కిషోర్, జబర్దస్త్ ఇమాన్యూయల్ తదితరులు.

# మహేష్‌బాబు అడ్వెంచర్ ఆరంభం?

రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా ఆఫ్రికన్ జంగిల్ అడ్వెంచర్ నేపథ్యంలో పాన్ వరల్డ్ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న చిత్రమిదే కావడంతో దేశవ్యాప్తంగా అభిమానులు ఈ సినిమా అనౌన్స్‌మెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మహేష్‌బాబు నటిస్తున్న 29వ చిత్రమిది. ఈ సినిమా కోసం మహేష్‌బాబు వర్క్‌షాప్స్‌లో పాలుపంచుకుంటూ తన పాత్ర కోసం సన్నద్ధమవుతున్నారు. 'ది ఇండియానా జోన్స్' తరహాలో సాగే అడ్వెంచరస్ థ్రిల్లర్ కథాంశమిదని సమాచారం. ఈ నెలాఖరులో ఈ సినిమాను అధికారికంగా ప్రకటించి, జూన్ లేదా జూలైలో షూటింగ్ మొదలుపెడతారని వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లడం కాస్త ఆలస్యం కానుందని తెలుస్తోంది. తొలుత లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపి..సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూట్‌ను మొదలుపెట్టనున్నారని సమాచారం. కె.ఎల్.నారాయణ ఈ చిత్రానికి నిర్మాత.



# పతంగ్ అందర్ని మనసులకు హత్తుకుంటుంది

ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలి సారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం టీజర్‌ను గురువారం ప్రసాద్ ఐమ్యాక్స్‌లో జరిగిన వేడుకలో గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సంచలన దర్శకుడు ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తో పాన్ ఇండియా సినిమాను తెరకెక్కిస్తున్న బుచ్చిబాబు సానా టీజర్‌ను విడుదల చేశారు. మరో అతిథి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఈ సినిమా కాంటెస్ట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ కౌశిక్, ప్రీతి పగడాల, వంశీ పూజిత్ ప్రణీత్ పత్తిపాటి, ఆటా సందీప్ మాస్టర్, మాజీ ప్లార్లమెంట్ సిరిసిల్ల రాజయ్య, నటి శాన్వి, రవిప్రకాష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ కంటెంట్ చూస్తుంటే సినిమా షూర్ షాట్ హిట్ అనిపిస్తుంది. ఈ సినిమాకు ఆ యూత్‌ఫుల్ వైబ్ కనిపిస్తుంది. మరో హ్యాపీడేస్‌లా ఘనవిజయం సాధిస్తుందన్న అనిపిస్తుంది. నాని నేను మా గురువు గారు సుకుమార్ దగ్గర పనిచేస్తున్నప్పుడు నాకు తెలుసు. మంచి టెక్నికల్ నాలెడ్జ్ వుంది. ఈ సినిమా మంచి విజయం సాధించి అందరికి మంచి పేరును తీసుకరావాలి అన్నారు. దర్శకుడు ప్రణీత్ మాట్లాడుతూ సినిమా టీజర్ నచ్చితే అందరికి సినిమా నచ్చినట్టే. ఒక తెలుగు కమర్షియల్ సినిమాలో వున్న ఎలిమెంట్స్ వున్నాయి. తప్పకుండ సినిమా నచ్చుతుంది. టీజర్ లో చెప్పినట్లుగా మ్యాచ్‌లో కలుద్దాం అన్నారు. నిర్మాత సంపత్ మక మాట్లాడుతూ ఈ సినిమా చాలా వ్యయ ప్రయాసాలతో జరిగింది. ఈ గాలిపటం దారం తెగకుండా చూసుకున్నాడు నాని. ఈ రోజు సినిమా బాగా రావడానికి టీమ్ అంతా కృషి చేశారు. టీజర్‌లో వున్నట్లు అందరూ మ్యాచ్ కోసం ఈసినిమా మళ్లీ మళ్లీ చూస్తారు. క్రియేటివ్ నిర్మాత నాని బండ్రెడ్డి మాట్లాడుతూ ఎంతో బిజీగా రెహమాన్ గారితో మ్యూజిక్ సిట్టింగ్‌ష్‌లో వున్న బుచ్చిబాబు గారు మా మీద ప్రేమతో వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా అందర్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈ సినిమా థియేటర్స్‌లో యూత్‌ఫెస్టివల్స్ జరుగుతాయి.సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ ఈ సినిమా విజయం సాధించి మరెంతో మందికి ప్రేరణగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com